1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 150 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులసెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 14 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 150 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 14 April 2025 PAGES : 8 PRICE : 3/-

## బాణసంచా పేలి ఎనిమిది మంది మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

అనకాపల్లి జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు
ఆరుగురి దుర్మరణం
వెంటనే జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి అనితతో ఫోన్ లో మాట్లాడిన చంద్రబాబు
ఎప్పటికప్పుడు తనకు నివేదిస్తుండాలని ఆదేశాలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 13) అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఆరుగురు కార్మికులు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి మిగతా 2లో

# 365 రోజుల్లో వందపడకల ఆసుపత్రి ప్రజలకు అంకితం చేస్తా

ఎర్రబాలెంలో 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమం
పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
రెండో కేబినెట్ సమావేశంలోనే వంద పడకల ఆసుపత్రిని
మంజూరు చేయించినట్టు వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 13)

మంగళగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలపడమే తన ధ్యేయమని రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, రెండో కేబినెట్ సమావేశంలోనే మంగళగిరికి వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించి, శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రానున్న 365 రోజుల్లో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. ఆదివారం మధ్యాహ్నం మంగళగిరి నియోజకవర్గం ఎర్రబాలెంలో 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి డ్రైవర్స్ కాలనీ, సలాం సెంటర్, ఉండవల్లి సెంటర్, సీతానగరం, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన 354 మందికి మంత్రి లోకేశ్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంగళగిరి అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని పునరుద్ఘాటించారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మిగతా 2లో

## భారత్‌కు చిక్కకుండా తప్పించుకునేందుకు తహవ్వుర్ రాణా 33 సాకులు..




(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 13)

తనను భారత్‌కు అప్పగించకుండా అమెరికా ప్రభుత్వానికి తహవ్వుర్ రాణా చాలా కుంటిసాకులు చెప్పాడు. చట్టపరమైన మార్గంలో ఎన్ని అవకాశాలున్నాయో అన్నింటినీ వాడుకొనేందుకు తీవ్రంగా యత్నించాడు. కానీ, ట్రంప్ సర్కారు అవేవీ పట్టించుకోకుండా అతడిని భారత్‌కు అప్పగించింది. ఈ ఏడాది జనవరి 21న అతడి న్యాయవాది జాన్ డి క్లైన్ అమెరికా విదేశాంగశాఖకు ఓ లేఖరాశాడు. భారత్‌లో తహవ్వుర్ రాణాను చిత్రహింసలు పెడతారని.. అతడికి 30 రకాల ఆరోగ్య సమస్యలున్నాయని పేర్కొన్నాడు. ఇండియా జైళ్లలోనే అతడు చనిపోయే అవకాశం ఉందని వెల్లడించాడు. "మరణశిక్షను ఎదుర్కోవడం కోసం భారత్‌కు అప్పగిస్తే షాకింగ్ పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అతడు తీవ్రమైన టార్చర్‌ను మిగతా 2లో

## అలా ఉండటం నాకు సరదా

నిఖిల్ ప్రశ్నలకు ఆసక్తికరంగా గేట్స్ సమాధానాలు
దాదాపు రెండేళ్లలో ఏఐ అన్నింటినీ మార్చేస్తుందన్న గేట్స్
ప్రజలు తొందరగా పదవీ విరమణ చేసేయొచ్చని వ్యాఖ్య

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 13)

ప్రముఖ జీరోధా సంస్థ సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ప్రపంచ కుబేరుల్లో ఒకరు, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గత ఏడాది పాల్గొన్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన రెండో భాగాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాడ్‌కాస్ట్‌లో మిగతా 2లో



## గవర్నర్ ఆమోదం లేకుండానే చట్టాలుగా మారిన బిల్లులు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 13)

బిల్లులను చట్టాలుగా చేసే ప్రక్రియలో దేశంలోనే తొలిసారిగా అరుదైన ఘటన తమిళనాడులో చోటుచేసుకుంది. గవర్నర్ ఆమోదం పొందకుండానే పది బిల్లులకు చట్ట హోదా కల్పిస్తూ తమిళనాడు ప్రభుత్వం శనివారం గెజిట్ విడుదల చేసింది. ఏదైనా చట్టం చేయాల్సి వస్తే ముందుగా శాసనసభలో దానిని బిల్లుగా ప్రవేశపెట్టి, ఆ తర్వాత గవర్నర్ ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వాలు పంపాల్సి ఉంది. తన పరిధి దాటి, జాతీయ స్థాయిలో ముడిపడిన అంశాలకు సంబంధించిన బిల్లులు ఉంటే వాటిని రాష్ట్రపతి ఆమోదానికి గవర్నర్ పంపుతారు. ఇదిలా ఉండగా తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను గవర్నర్ ఆర్.ఎన్.రవి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా మిగతా 2లో

## రాష్ట్రాల బిల్లులపై రాష్ట్రపతికి గడువు

3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలి
లేదంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు
తమిళనాడు వివాదంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు
గవర్నర్ల నిష్క్రియపైనా న్యాయ సమీక్ష...
ఆ అధికారం తమకుందన్న ధర్మాసనం



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 13)

శాసనసభలు ఒకటికి రెండు సార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు కారణాలనూ జత చేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ నెల 8న సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. 415 పేజీల ఆ తీర్పులోని పూర్తి వివరాలు శుక్రవారం రాత్రి సుప్రీంకోర్టు వెబ్‌సైట్ ద్వారా అందుబాటులోకి వచ్చాయి.

## అనకాపల్లి బాణసంచా ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



అనకాపల్లి జిల్లాలో విషాద ఘటన
కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం
8 మంది మృతి... ఏడుగురికి తీవ్ర గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 13)

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులకు ప్రభుత్వం తరపున పూర్తి అండ ఉంటుందని భరోసా ఇచ్చారు.మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్‌ఆర్ఎఫ్) నుంచి రూ. 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మిగతా 2లో

## 30 రోజుల్లో దేశాన్ని వీడండి.. అమెరికా హెచ్చరిక

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 13)

అమెరికాలో ఎక్కువకాలం నివసిస్తున్న విదేశీ జాతీయులు తప్పనిసరిగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ హెచ్చరికలు జారీ చేసింది. "అమెరికాలో 30 రోజులకు మించి నివసిస్తున్న వారు కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే.. నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు.అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి" అని ఎక్స్‌లో సందేశం ఉంచింది. "సొంతంగా అమెరికాను వీడటమే ఉత్తమమైన మార్గం. మీ సామాను సర్దుకొని విమానం ఎక్కండి. మీకు ఎటువంటి నేర నేపథ్యం లేకపోతే అమెరికాలో సంపాదించుకొన్న సొమ్మును దాచుకొని మిగతా 2లో




## ఇది మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల...

చినకాకాని వద్ద 100 పడకల ఆసుపత్రి
ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నారా లోకేశ్
భూమి పూజ అనంతరం శిలాఫలకం ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 13)

మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేశారు. కూటమి నేతలతో కలిసి భూమిపూజ నిర్వహించిన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం, కల్చరల్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కూడా పాల్గొన్నారు. దీనిపై నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. ఏడాదిలోగా ఆ కలను మిగతా 2లో



## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు

ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల బదిలీ
సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ
ఆర్పీ సిసోడియా చేనేత, జౌళి శాఖకు బదిలీ
జయలక్ష్మికి రెవెన్యూశాఖ అదనపు బాధ్యతలు
పలు శాఖలకు కొత్త డైరెక్టర్ల నియామకం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 13)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదివారం ఉత్తర్వులు విడుదల చేశారు.ప్రస్తుతం రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆర్పీ సిసోడియాను చేనేత, జౌళి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేశారు. సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయలక్ష్మికి రెవెన్యూశాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఐటీ శాఖ కార్యదర్శి మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

## అనకాపల్లి బాణసంచా ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

అందజేయనున్నట్లు మోదీ ప్రకటించారు. అదేవిధంగా, గాయపడిన వారికి రూ. 50 వేల రూపాయల పరిహారం అందజేస్తామని తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు."ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగడం చాలా బాధాకరం. ఈ దుర్ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు అన్ని విధాలా సహాయం చేయడానికి స్థానిక యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో 8 మంది మరణించగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుల్లో ఎక్కువ మంది తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటకు చెందిన వారుగా గుర్తించారు.

### బాణసంచా పేలి ఎనిమిది మంది మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

అనితతో సీఎం ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

అగ్నిప్రమాద సమయంలో కర్మాగారంలో ఎంతమంది కార్మికులు ఉన్నారు, వారి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని సీఎం ఆరా తీశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని అన్నారు. ఘటనపై విచారణ చేసి తనకు నివేదించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అధికారులు సీఎంకు వివరించారు. అత్యవసరమైన అన్ని రకాల వైద్య సేవలు బాధితులకు అందేలా చూడాలని, బాధితుల ఆరోగ్య పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### 365 రోజుల్లో వందపడకల ఆసుపత్రి

## ప్రజలకు అంకితం చేస్తా

సహకారంతో ఎప్పుడూ లేని విధంగా 90 రోజుల్లోనే ఫైలును కేబినెట్ ముందుకు తీసుకువచ్చామని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ, నీరు, గ్యాస్, విద్యుత్ ప్రాజెక్టులను జూన్ నెల నుండి ప్రారంభిస్తామని లోకేశ్ వెల్లడించారు. పార్కులు, చెరువులను అభివృద్ధి చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి పార్కును ప్రారంభించామని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో 31 కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చానని, అందులో 17 భవనాలకు స్థలాలు గుర్తించామని, రెండింటి నిర్మాణాలు ప్రారంభించామని తెలిపారు. రానున్న 18 నెలల్లో కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వంలో రోడ్ల దుస్థితిని గుర్తు చేస్తూ, ప్రస్తుతం గుంతలు పూడ్చి రోడ్లను బాగు చేస్తున్నామని చెప్పారు. పీపీపీ విధానంలో మంగళగిరి - తెనాలి ఫోర్ లైన్ రోడ్డును చేపట్టామని తెలిపారు. వరదల సమయంలో మహానాడు కాలనీలోని ఇళ్లలోకి నీరు చేరకుండా రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో ఓటమి తనలో కసిని పెంచిందని, ఐదేళ్లు కష్టపడి ప్రజల మనసు గెలుచుకుని భారీ మెజారిటీతో విజయం సాధించానని లోకేశ్ అన్నారు. నిరుపేదలకు తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు అందజేశామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని, పట్టుదల, నిబద్ధతతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మంగళగిరి అభివృద్ధికి సంబంధించిన ప్రతి విషయంలోనూ ఎమ్మెల్యేగా తన పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. స్వచ్ఛ మంగళగిరి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల సహకారంతో మంగళగిరిని నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారత్‌కు చిక్కకుండా తప్పించుకునేందుకు తహవ్వుర్ రాణా 33 సాకులు..

ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఓ పాకిస్థానీ కావడమే అందుకు కారణం. దీనికి తోడు భారత చరిత్రలోనే అత్యంత దారుణమైన ఉగ్రదాడితో అతడి పేరును ముడిపెట్టడం కూడా ఒకటి. కొన్నేళ్లుగా రాణా ఆరోగ్యం క్షీణిస్తోంది. గత ఐదేళ్ల నుంచి పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. లాస్ ఏంజెలెస్‌లోని మెట్రోపాలిటిన్ కారాగారంలో ఉన్నాడు. అతడికి పార్కిన్సన్ వ్యాధి ఉన్నట్లు 2024లో గుర్తించారు. ఇక జ్ఞాపకశక్తికి సంబంధించిన సమస్యలతో కూడా బాధపడుతున్నాడు. మూత్ర సంబంధ సమస్యలున్నాయి. అతడి బ్లాడర్‌లో పెరుగుతున్న కండరం క్యాన్సర్ అనే అనుమానం ఉంది" అని పేర్కొన్నాడు. వీటితోపాటు కిడ్నీ సమస్యలు, టీబీ, సైనస్, బ్రాంకోటైస్, ఆస్థమా, థైరాయిడ్ సమస్యలు, వినికిడి సమస్యలు ఇలా పలు రకాలు ఉన్నట్లు చెప్పాడు. దీంతోపాటు భారత జైళ్లలో పరిస్థితి అత్యంత ఘోరంగా ఉంటుందని పేర్కొన్నాడు. రాణా మొత్తం 33 ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వెల్లడించాడు.

**అమెరికా విదేశాంగశాఖ ఏమందంటే..?**

రాణా లాయర్ లేఖకు అమెరికా విదేశాంగశాఖ నాడు స్పందించింది. అతడిని కచ్చితంగా భారత్‌కు అప్పగిస్తామని దానిలో తేల్చిచెప్పింది. రాణా లాయర్ లేఖను విదేశాంగ మంత్రి మార్కో రూబియో కార్యాలయం కొట్టిపారేసింది. భారత్ అంతర్జాతీయ చట్టాలను పాటిస్తుందని, జైళ్లలో చిత్ర హింసల నిరోధానికి ఐరాస చట్టంపై సంతకం చేసిందని వెల్లడించింది. వారెంట్ ప్రకారం రాణాను ఎప్పుడైనా భారత్‌కు అప్పగించవచ్చని.. అతడికి సంబంధించిన వైద్యసమాచారం వేగంగా అందించాలని సూచించింది.

గత వారం రాణాను జాతీయ దర్యాప్తు సంస్థ బృందం భారత్‌కు తీసుకొచ్చింది. అతడిని 18 రోజుల కస్టడీకి అప్పజెపుతూ న్యాయస్థానం తీర్పును ఇచ్చింది. దీంతో ఎన్ఐఏ అతడిని విచారించడం మొదలుపెట్టింది. ముంబయి దాడులకు సూత్రధారులను గుర్తించే పనిని మొదలుపెట్టింది. ముఖ్యంగా ఈ దాడుల్లో ఇలియాస్ కశ్మీరీ, అబ్దుర్ రెహ్మాన్, జకీయూర్ రెహ్మాన్ లఖ్వీ పాత్రలపై సమాచారం సేకరించనున్నారు.

## అలా ఉండటం నాకు సరదా

పలు ఆసక్తికర విషయాలు వీరి మధ్య చర్చకు వచ్చాయి.భారత్‌లో ఉన్నన్ని రోజులు ఎందుకు బిజీబిజీగా కనిపిస్తారని నిఖిల్ అడిగిన ప్రశ్నకు బిల్ గేట్స్ ఆసక్తికరంగా సమాధానం ఇచ్చారు. అలా ఉండటం తనకు సరదా అని వ్యాఖ్యానిస్తూ కఠినంగా ఉంటూ పని చేయాలి అనుకుంటూ మనల్ని మనం మోసం చేసుకోకూడదన్నారు.పెట్టుబడుల కోణంలో అధిక జనాభా మంచిదా కాదా అని నిఖిల్ అడిగిన ప్రశ్నకు గేట్స్ షాకింగ్ సమాధానం ఇచ్చారు. దాదాపు రెండేళ్లలో ఏఐ అన్నింటినీ మార్చేస్తుందని, ప్రజలు తొందరగా పదవీ విరమణ చేసేయొచ్చని అన్నారు. పని వారాలు కూడా తగ్గిపోతాయని పేర్కొన్నారు. ప్రజలు తమ సమయాన్ని ఎలా గడపాలి అనే దానిపై ఆలోచనలు చేయాల్సి ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తనకు పని లేకపోయినా తాను దాన్ని కల్పించుకుంటున్నానని తెలిపారు. ఏఐతో వచ్చే మార్పుల కోసం ప్రస్తుతం ప్రజలు కూడా ఎదురుచూస్తున్నారన్నారు. ఈ పాడ్‌కాస్ట్‌లో గేట్స్ సోషల్ సర్వీస్ పైనా చర్చించుకున్నారు.

## గవర్నర్ ఆమోదం లేకుండానే చట్టాలుగా మారిన బిల్లులు

రిజర్వులో ఉంచారు. సుదీర్ఘకాలం పాటు బిల్లులను రిజర్వులో ఉంచడంతో స్టాలిన్ సర్కారు గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గవర్నర్ చర్య రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరించింది. ఏదైనా బిల్లును మంత్రివర్గం సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే దానికి గరిష్ఠంగా నెల మాత్రమే గడువు తీసుకోవాలని వెల్లడించింది. రిజర్వులో ఉంచిన పది బిల్లులను గవర్నర్ ఆమోదం పొందినట్లు పరిగణించాలని స్పష్టం చేసింది. అత్యున్నత న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో.. ఆ బిల్లులకు చట్ట హోదా కల్పిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. 2023 నవంబరు 18న వాటిని గవర్నర్ ఆమోదించినట్లు భావించాలని పేర్కొంది. గవర్నర్ లేక రాష్ట్రపతి ఆమోదం లేకుండా బిల్లులు చట్టంగా మారడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి అని డీఎంకే సీనియర్ న్యాయవాది, రాజ్యసభ ఎంపీ విల్సన్ పేర్కొన్నారు.

## 30 రోజుల్లో దేశాన్ని వీడండి.. అమెరికా హెచ్చరిక

బయల్దేరండి" అని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వెల్లడించింది. ఇలాంటి వారు విమాన టికెట్ సొమ్మును భరించలేకపోతే.. రాయితీ ఇచ్చేందుకు అమెరికా ఏర్పాట్లు చేసింది. ఈ నిబంధనలు పాటించకపోతే తక్షణమే దేశం నుంచి పంపిచేస్తామని పేర్కొంది. అంతేకాదు.. ఫైనల్ ఆర్డర్ అందుకొన్న వారు ఒక్క రోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్లు ఫైన్, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని. వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది. ఈ నిర్ణయం నేరుగా హెచ్1బీ, విద్యార్థి పర్మిట్లపై ఉండేవారికి వర్తించదు. కానీ, సరైన అనుమతులు లేకుండా అమెరికాలో ఉండిపోయే వారిపై మాత్రం దీనిని కచ్చితంగా అమలు చేయనున్నారు. ఎవరైనా హెచ్1బీ వీసాపై వచ్చి ఉద్యోగం కోల్పోతే.. వారు నిర్ణీత సమయం దాటి అమెరికాలో ఉంటే మాత్రం చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. విద్యార్థి, హెచ్1బీ వీసాదారులు అమెరికా చట్టాలు సూచించిన అన్ని నిబంధనలు కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

## ఇది మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల...

నెరవేరుస్తామని చెప్పాను. ఇప్పుడు మాట నిలుపుకుంటున్నాను. ఇవాళ 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్నాను. 1984లో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ గారు వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకం వద్ద సెల్ఫీ దిగాను. మంగళగిరి పట్టణంలో 40 ఏళ్ల క్రితం 30 పడకల ఆసుపత్రికి అన్న ఎన్టీఆర్ గారు శంకుస్థాపన చేశారు. 40 ఏళ్ల తర్వాత 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నేను శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు

భాస్కర్ కాటమనేనికి ఏపీ హెచ్ఆర్‌డీఐ డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్‌గా ముత్యాలరాజును నియమించారు. రైతు బజార్ల సీఈవోగా కె.మాధవీలతను, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ కార్యదర్శిగా గౌతమిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయుష్ డైరెక్టర్‌గా దినేష్ కుమార్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నీలకంఠారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 100 శాతం ఉత్తీర్ణత



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 13)

ఉలవపాడు మండలం కరేడు గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థునులు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 100 శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కిలారి సింధు తెలియజేశారు. 12వ తేదీ ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో పాఠశాల విద్యార్థినులు కృషితో, పట్టుదలతో తమ ప్రతిభను చాటారు. ఎంపీసీ ఈ సంవత్సరం మొత్తం 15 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులై 100% ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బి.భవాని అత్యధికంగా 938/1000 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థునులు మొత్తం 26 మంది విద్యార్థినులలో 21 మంది ఉత్తీర్ణత సాధించి, 80.76% ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారు. ఇందులో సిహెచ్. లావణ్య అత్యధికంగా 403/470 మార్కులు సాధించారు. ఈ ఫలితాలు విద్యార్థినుల కృషికి, టీచర్ల అంకితభావానికి, మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నాయి అని విద్యార్థినుల భవిష్యత్తు మరింత వెలుగొందాలని ఆశిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలియజేశారు. పాఠశాలకు బదిలీపై వచ్చిన మొదటి బ్యాచ్ లోనే 100% ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు మంచి ప్రతిభ చూపడం పట్ల పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్పర్సన్ గ్రామస్తులు ప్రిన్సిపాల్ ను ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందిని, విద్యార్థునులను అభినందనలు తెలియజేశారు.

## రావులపల్లి రవణమ్మ మృతికి సీపీఐ నాయకుల సంతాపం

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 13)

రావులపల్లి చెంచయ్య సతీమణి రావులపల్లి రవణమ్మ మృతికి ఆదివారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు సంతాపం తెలిపారు. సీపీఐ మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య మాట్లాడుతూ ఈమె గుండె సంబందించిన వ్యాధితో విజయవాడలో మృతి చెందారు. చెంచయ్య భాగస్వామిగా ఉంటూ సీపీఐ నిర్వహించే అన్ని ఉద్యమాలలో పార్టీకి సేవలందించారని అన్నారు. కమ్యూనిస్టు నాయకుడు బార్య గా కాకుండా ఒక సామాజిక బాధ్యత కలిగిన మహిళగా అనేక ఉద్యమాలలో పాలుపంచుకుని అనారోగ్యంతో నిన్న మరణించటం వారి కుటుంబానికి కాకుండా కమ్యూనిస్టు శ్రేణులకు, కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు తీరని లోటు ఏ ఆశయాలతో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో పాల్గొనుచున్నదో భారత దేశంలో ఆ ఆశయాలు ఇంకా పూర్తిగా నెరవేరలేదు. మిగిలిన ఆ లక్షణాలు పూర్తి చేసేదానికి మేమంతా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. వారి ఇంటికి ఎవరు పోయినా భోజనం చేయకుండా పంపించేది కాదన్నారు. అలాంటి మాతృ మూర్తికి ఘనంగా నివాళులర్పించాము. అలాగే ఈ నివాళుల సభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఆమె ఆశయాలు నెరవేర్చటానికి మేము కంకనబద్దులమై ఉంటామని తెలిపారు. ఈ సంతాప సభలో టీడీపీ సీనియర్ నాయకులు కామెపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సభలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు కూరగాయలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 13)

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని మాయాబజార్ లో ఉన్న సిపిఎం ఆఫీస్ నందుఆదివారం వ కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుడు అత్తిమంజరి గోపాల్, మల్లీశ్వరి దంపతుల కుమారుడు రామ శివకృష్ణ పుట్టినరోజు వేడుకలను దివ్యాంగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు రామ శివకృష్ణ కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు అనంతరం నిరుపేదలైన 20 మంది దివ్యాంగులకు అత్తిమంజరి గోపాల్, మల్లీశ్వరి దంపతుల కుమారుడు రామ శివకృష్ణ వారి చేతులు మిందగా కూరగాయలు పంపిణీ చేశారు. అధ్యక్షులు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ రామ శివకృష్ణ జన్మదిన వేడుకులు ఇక్కడ అందరి సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అలాగే దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం ద్వారా వారు తమ జీవనం సాఫీగా కొనసాగించేందుకు సహాయం లభిస్తుంది అని అన్నారు. రామ శివకృష్ణ మాట్లాడుతూ ఈరోజు నా పుట్టినరోజు వేడుకలను పెద్దవాళ్ల సమక్షంలో చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. అదే విధంగా మీ యొక్క ఆశీర్వాదం నాకు ఎప్పుడూ ఉండాలని అలాగే కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు చాలా బాగున్నాయని నిజమైన పేదవారిని గుర్తించి పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే అత్తిమంజరి గోపాల్ మాట్లాడుతూ ఆదివారం మా





కుమారుడు రామ శివకృష్ణ పుట్టినరోజు కార్యక్రమం పేదవారి సమక్షంలో నిర్వహించడానికి ముఖ్య కారణం మా కుమారుడే వాడి సూచన మేరకే ఈ కార్యక్రమం నిర్వహించామని ఇంత చిన్న వయసులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని మంచి ఉద్దేశం నా కుమారుడుకు ఉన్నందుకు మేము గర్విస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కటకం శ్రీనివాసులు,అత్తిమంజరి గోపాల్,మల్లేశ్వరి, రామ శివకృష్ణ, పర్వతాల రమేష్, పెయ్యాల రమణయ్య, చవల సురేంద్రబాబు,బండి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు..



## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- (మీ కోసం)తాత్కాలికంగా రద్దు - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)

ఏప్రిల్ (సోమవారం) 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ (ప్రభుత్వ సెలవు దినం) జయంతి సంధర్భ ంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమంను తాత్కాలికంగా రద్దు చేయడమైనదని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదులు చేసేందుకు వ్యయ ప్రయాసలుపడి జిల్లా పోలీసు కార్యాలయంకు సోమవారం ప్రజల్వెరూ రావద్దని జిల్లా ఎస్పీ తెలిపారు. ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

హరిహర క్షేత్రం 19వ వార్షికోత్సవం సందర్భంగా

## హరిహర కళ్యాణం

# కమనీయంగా, రమణీయంగా

# శాంతి కళ్యాణ మహోత్సవం







(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఏప్రిల్ 13)

శ్రీ హరిహర క్షేత్రంలో శనివారం రాత్రి హరి హర శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా సురేష్ దంపతులు కళ్యాణం ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఆగమ విశారద కృష్ణ శర్మ బృందం అధ్వర్యంలో వైష్ణవ, శైవ ఆగమం ప్రకారం శిద్దా కుటుంబ సభ్యులచే శాంతి కల్యాణ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహింపచేశారు. ఈ సందర్భంగా శిద్దా సుధీర్ కుమార్, శృతి దంపతులు హరి హర శాంతి కల్యాణం పునస్కరించుకొని స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు, రజిత యజ్ఞోపవేతం, ప్రత్యేక ముత్యాల తలంబ్రాలు, పూలు, పండ్లు నూతన వస్త్రాలు సమర్పించారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు, గోవింద నామాలు, భక్తుల సందడి నడుమ శివ కేశవ కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణం ప్రధాన ఘట్టం మంగళ సూత్ర ధారణ అత్యంత కన్నుల పండువలా నిర్వహించారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలసి శివ కేశవులకు ముత్యాల తలంబ్రాలు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. కల్యాణ మహోత్సవం వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. కల్యాణ మహోత్సవం అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు మాట్లాడుతూ శ్రీ హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శాంతి కళ్యాణంలో పాల్గొనడం సంతోషంగా ఉందని శివ కేశవుల కృపతో సమస్త మానవాళి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం





వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా పాండురంగరావు దంపతులకు, శిద్దా సుధాకర్ దంపతులకు, శిద్దా సుధీర్ దంపతులకు, శిద్దా బాలాజీ దంపతులకు, శిద్దా సురేష్ స్వామి వారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలు, వేద ఆశీర్వదాలు అందచేసారు. (తరువాయి 4లో...)

# పేదల విద్య కోసం కూటమి ప్రభుత్వం

**ఎంత ఖర్చునైనా భరిస్తుంది**
**లోకేశ్ విద్యాశాఖలో తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనం**
**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 13)

పేదల విద్య కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. ఆదివారం కొండపి ఎస్సీ బాయ్స్ హాస్టలులో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలు, విద్యార్థుల రూమ్‌లు పరిశీలించారు. అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పేదల విద్య కోసం మా ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు

4

# ప్రశాంతంగా ముగిసిన హనుమాన్ శోభయాత్ర బైక్ ర్యాలీ

నెల్లూరు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ ఏ ఆర్ దామోదర్
ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుండి ఆర్ఎస్ఆర్ స్కూల్ వరకు నిర్వహణ
ఎప్పటికప్పుడు శోభయాత్ర కదలికలను కమాండ్ కంట్రోల్ నుంచి
సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తూ అధికారులకు తగిన సూచనలు జారీ
ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా
విజయవంతంగా శోభయాత్ర నిర్వహణ
సమన్వయంతో విజయవంతంగా బందోబస్త్ నిర్వహించిన
పోలీసు అధికారులు, సిబ్బందిని అభినంధించిన ఎస్పీ

4




## స్టేట్ ఫస్ట్ విద్యార్థినిని సత్కరించిన మన చారిటబుల్ ట్రస్ట్ పులి శ్రీనివాసులు

# ఐఏఎస్ సాధించడమే లక్ష్యం

**తమ్మినేని చాతుర్య**



(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 13)

కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని తమ్మినేని చాతుర్య ఇంటర్మీడియట్ హెచ్ఈసీలో వెయ్యికి 980 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు కైవసం చేసుకుంది. పేద కుటుంబానికి చెందిన చాతుర్య ప్రభుత్వ పాఠశాలలోనే పదో తరగతి వరకు చదివింది. ఐఏఎస్ సాధించాలనేది తన లక్ష్యమని, ప్రభుత్వం, ప్రజా సంఘాలు, సంస్థలు, సహకరిస్తే ఉన్నత విద్య అభ్యసిస్తానని తెలిపింది. ఈ సందర్భంగా స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ పులి శ్రీనివాసులు శాలువా పూలమాలలతో సన్మానం చేసి సత్కరించారు. పులి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థినికి చదువుకు ఏదైనా అవసరం వస్తే మమ్మల్ని సంప్రదించండి మా వంతు సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.

## కమనీయంగా, రమణీయంగా శాంతి కళ్యాణ మహోత్సవం







శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్యాణానికి విచ్చేసిన భక్తులందరికి కల్యాణ తలంబ్రాలు, తీర్థప్రసాదాలు, అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా హనుమంతరావు, శిద్దా సాయి బాబు, శిద్దా వెంకట ప్రసాద్, శిద్దా శ్రీనివాసరావు, శిద్దా కాశీ, మారం వెంకారెడ్డి, బొమ్మిశెట్టి కిరణ్ కుమార్, బొగ్గవరపు సుబ్బారావు, శ్రేయోభిలాషులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల విద్య కోసం కూటమి ప్రభుత్వం

మరమ్మతులు చేస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, సౌకర్యాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్ లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. లోకేష్ విద్యాశాఖలో తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనం. లోకేష్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ సురక్షితంగా ఉందని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన హనుమాన్ శోభయాత్ర బైక్ ర్యాలీ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 13)**

నెల్లూరు పట్టణంలో ఆదివారం జరిగిన హనుమ భక్త శోభాయాత్ర బైక్ ర్యాలీ, ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి కేవీఆర్ పెట్రోల్ బంక్ మీదగా ఆర్టీసీ బస్టాండ్, గాంధీబొమ్మ, ఆత్మకూరు బస్టాండ్ మీదగా స్టోన్ హౌస్‌పేటలోని ఆర్ఎస్ఆర్ పాఠశాల వరకు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా, ఉత్సాహంగా ముగిసింది. వేలాది మంది భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ యాత్రలో పాల్గొన్నారు. హనుమాన్ శోభాయాత్రను జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి సీసీ కెమెరాల ద్వారా జిల్లా ఇన్చార్జి ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నిరంతరం పర్యవేక్షిస్తూ, శోభాయాత్ర సాఫీగా , ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యాత్ర మార్గంలో ట్రాఫిక్‌ను, ప్రజల కదలికలను, శోభయాత్ర జరుగుతున్న విధానం, వెళ్ళే మార్గం, చుట్టుపక్కల పరిస్థితులను గమనిస్తూ పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు పలు సూచనలు తెలియజేశారు. పోలీస్ శాఖ తరఫున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకొని, సజావుగా కార్యక్రమం ముగియడానికి కృషి చేశామని, శోభాయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ముందస్తుగా అన్ని భద్రతా ఏర్పాట్లను చేపట్టి, డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల మానిటరింగ్, మొబైల్ పార్టీలు, డ్యూటీలో ఉన్న సిబ్బంది సహకారం, కృషి కారణంగానే విజయవంతంగా, ఎలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా బందోబస్తు నిర్వహించగలిగామని ఇంచార్జ్ ఎస్పీ తెలిపారు. మున్ముందు కూడా ఇదే స్ఫూర్తి తో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఎవరికి కేటాయించిన విధులను వారు అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా నిర్వర్తించడం, వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సాఫీగా సాగేలా నిరంతరం పర్యవేక్షించి, బందోబస్తు విధులు నిర్వహించి, విజయవంతంగా ర్యాలీ ముగింపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు" తెలిపారు. అంతేగాక భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.





## సంగీతం మనసును ఆహ్లాదపరుస్తుంది

### మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 13)**




శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగిన పాటలు పోటీలు పోటా పోటీగా సాగాయి. లయన్స్ క్లబ్ మాచర్ల పల్నాడు ఆధ్వర్యంలో చుండూరి వెంకటేశ్వర్లు నిర్వహణలో స్థానిక మానుకొండ కల్యాణ మండపంలో జరిగిన 'పాడుతా హాయిగా'పాటల పోటీలకు ముఖ్యఅతిధిగా మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు హాజరై పోటీలను ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ పల్నాడు సేవా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. సంగీతం మనసును ఆహ్లాదపరుస్తుందని, ఉల్లాసాన్ని కల్గిస్తుందని తెలిపారు. పాటల పోటీల న్యాయ నిర్ణయితలుగా విశ్వేశ్వరరావు, రవివర్మలు వ్యవహరించగా,కె. సాయిమార్కొండారెడ్డి, పివి. నరసరాజులు వాఖ్యాతులుగా వ్యవహరించారు. పోటీలలో 40 మంది పాల్గొనగా, 22 మంది ఫైనల్ పోటీలలో పాటలు పాడారు. మొదటి స్థానాన్ని విజయవాడకు చెందిన మాధవి, రెండవ స్థానంలో చిలకలూరిపేటకు చెందినహనుమంతరావు, మూడో స్థానంలో విజయవాడకు చెందిన శివబాబు, నాల్గొవ స్థానంలో రామారావు, ఐదో స్థానంలో డి. చిన్నాలు నిలిచారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో రంగస్థల పౌరాణిక కళాకారులు కందుకూరి నాసరయ్యను నీలంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి సేవా సంఘంవారు గండపెండారంతో సత్కరించారు. ముందుగా లయన్ కెపి చంద్రశేఖరరెడ్డి దంపతలు జ్యోతి ప్రజ్వలన చేశారు. లైన్స్ క్లబ్ పాస్ట్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ కె. అంకా ప్రకాష్, ఆర్టీసి డీఎం ముత్యాలు నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ బత్తుల ఏడుకొండలు, అల్లం కోటిరెడ్డి, విడేల శ్రీనివాసరావు, చుండూరి సత్యనారాయణ, నామేపల్లి శ్రీనివాసరావు, డాక్టర్ ఎం కమలహాసన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మంగమ్మ తిరునాళ్ల సందర్భంగా మెడికల్ క్యాంప్

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 14)**

మండలంలోని శ్రీశ్రీశ్రీ మంగమ్మ తల్లి సమేత గరటయ్య స్వామి వార్ల తిరునాళ్ళ మహోత్సవం హనుమంతునిపాడు మండలంలోని మంగమ్మ పల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుచున్నది. భక్తులు వేలాది మంది వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందుతున్నారు. ఈ సందర్భంగా గుడి వద్ద హనుమంతుని పాడు మండలంలోని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ సందీప్ ఆదేశంతో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ వేసవిలో మండుటెండలో వచ్చిన భక్తులకు ఈ మెడికల్ క్యాంప్ చాలా అవసరం అయిందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందనవనం సచివాలయం పరిధిలోని ప్రజా ఆరోగ్య కేంద్ర సిబ్బంది యం.యల్.హెచ్. పి మురళీ కృష్ణ ఏ.యన్.యం నాగమణి ఆశా వర్కర్లు గోన స్వర్ణలత దేవమ్మ తదితరులు పాల్గొని భక్తులకు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమం నుద్దేశించి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపోగు రాబర్ట్ (రోబో) మాట్లాడుతూ ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా అందించాల్సిన అవసరం ఉందని అది మన విజనరీ లీడర్ చంద్రబాబు ప్రభుత్వం సక్రమంగా నిర్వహిస్తుందని తెలిపారు. మన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కనిగిరి లోని ప్రభుత్వ వైద్య శాలను మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ గా తీర్చి దిద్దారని గుండెపోటుకు సంభందించిన వారికి ఖరీదైన ఇంజెక్షన్ ఉచితంగా అందుబాటులోకి తెచ్చిన ఘనత డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలకు ధీటుగా అధునీకరించటంలో కనిగిరి ఎమ్మెల్యే ముందున్నారని అందరు ఆయనను అనుసరించాలని అసెంబ్లీ లోనే వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో ప్రశంసలు అందుకున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఇటువంటి ఉన్నత మనస్తత్వం కలిగిన నాయకులు మన శాసన సభ్యులు కావటం ఈ నియోజకవర్గ ప్రజల అదృష్టం అని చెప్పారు. కనిగిరి నియోజక వర్గంలో 60 వేల మందికి పైగా ఉచితంగా కాంతి ఆపరేషన్లు చేయించారని మోకాలు ఆపరేషన్ల తోపాటు గుండెకు సంబంధించిన వ్యాధులకు ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించు చున్నారని ముఖ్యంగా ఫ్లోరిన్ వాటర్ కారణంగా కిడ్నీ బాధితుల కోసం పోరాడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



## ముప్పవరం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 13)**

జె పంగులూరు మండలం ముప్పవరం గ్రామంలో కుక్కపల్లి భాస్కరరావు మాతృమూర్తి కాంతమ్మ అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు మంత్రి గొట్టిపాటి రవికుమార్. కొమ్ము కాంతారావు భార్య సలోమి ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి సలోమి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన దాసరి పుష్పాలు, కొమ్ము పాపమ్మలు చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి ఇళ్లకు వెళ్ళి వారిని పరామర్శించారు.









# జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు నష్టం లేదు

**ఆ వాదనలో పస లేదు**

**కేంద్రంలో ఎవరికి ఓటు వేయాలో, రాష్ట్రంలో ఎవరికి ఓటు వేయాలో ఓటర్లకు స్పష్టంగా తెలుసు**

**వారి విజ్ఞతను ప్రశ్నించలేం**

**తరచూ ఎన్నికలు జరుగుతుంటే ప్రభుత్వాలు గట్టి నిర్ణయాలు తీసుకోలేవు**

**ఏకకాల ఎన్నికలతో దేశానికి ప్రయోజనం**

**సర్వతోముఖాభివృద్ధికి జమిలి ఎన్నికలు దోహదం**

**భారత గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు**

**తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక పై సదస్సు**







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 13)

జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు నష్టం అనే వాదనలో పసలేదని భారత గౌరవపూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. లోక్ సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరిగినా ఎక్కడ ఎవరికి ఓటు వేయాలి అన్న విచక్షణ ఓటర్లకు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. శనివారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలోఒకే దేశం - ఒకే ఎన్నికఅంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ జమిలి ఎన్నికల వల్ల దేశానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనపై, అభివృద్ధిపై నూటికి నూరు శాతం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. జమిలి ఎన్నికల వల్ల సమయము, వనరులు ఆదా అవుతాయని, పరిపాలనపై, అభివృద్ధిపై నూటికి నూరు శాతం దృష్టి పెట్టడానికి వీలవుతుందని చెప్పారు. పదే పదే ఎన్నికలు నిర్వహించడం వల్ల దీర్ఘకాలికంగా దేశానికి, రాష్ట్రాలకు మేలు చేకూర్చే గట్టి నిర్ణయాలను తీసుకోవడానికి వీలవదు. ఏదైనా గట్టి నిర్ణయం తీసుకుంటే రాబోయే ఎన్నికలో వ్యతిరేకత వస్తుందేమో అని వెనకడగు వేయాల్సి వస్తుంది. ప్రతిసారీ ఎన్నికలు నిర్వహిస్తుండడం వల్ల ఎన్నికల నియమావళి కారణంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి కూడా వీలవదు. సంక్షేమ పథకాల అమలులో అవరోధాలు ఏర్పడతాయి. దీనివల్ల పేదలు నష్టపోతారు.ఎప్పటికప్పుడు ప్రభుత్వ సిబ్బందిని ఎన్నికల విధులకు పంపించడం వల్ల వారి వారి రోజువారీ విధుల్లో అవాంతరాలు ఏర్పడి అభివృద్ధి, సంక్షేమం కుంటుపడుతుంది దేశంలో ఎప్పుడూ ఏదో ఒక చోట ఎన్నికలు జరుగుతూనే ఉండడం వల్ల పార్టీలు, నేతలు, శాసనసభ సభ్యులు, ఎంపీలు, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు తమ శక్తియుక్తులన్నింటినీ వచ్చే ఎన్నికల్లో గెలవడంపైనే దృష్టి పెడతాయి తప్పించి పరిపాలనపై కాదుఅని వెంకయ్య నాయుడు చెప్పారు.

జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు ముప్పు అన్న వాదన సరికాదు అని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. ఏకకాల ఎన్నికల ఆలోచన ఇప్పటిది కాదు. ఎప్పటినుంచో ఉన్నదే. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో అమలు చేసినదే. కొంత మంది, ముఖ్యంగా కొన్ని రాజకీయ పార్టీలు, రాజకీయ కారణాలతో జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయికొన్ని పార్టీలు ఒకే దేశం - ఒకే ఎన్నిక'ను ప్రాంతీయ పార్టీలకు ముప్పు అంటూ తప్పుగా భాష్యం చెబుతూ ప్రచారం చేస్తున్నాయి. మన మొట్టమొదటి ప్రధానమంత్రి నెహ్రూ హయాంలో 1952,1957,1962లో, ఆ తర్వాత ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 1967లో ఏకకాల ఎన్నికలు జరిగాయి. అంటే కేంద్రానికి, రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. మన దేశంలో జరిగిన ఎన్నికలను స్థూలంగా గమనిస్తే గతంలో జమిలి ఎన్నికలు జరిగినప్పుడు కేంద్రంలో ఒకే పార్టీ దీర్ఘకాలం పాటు అధికారంలో ఉన్నా ప్రాంతీయ పార్టీలు ,విపక్ష పార్టీలు స్పష్టమైన ఆధిక్యంతో గెలిచినట్లు స్పష్టమవుతుంది. అని చెప్పారు. 1957 లో కేంద్రంలో జవహర్ లాల్ నెహ్రూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధానిగా ఉన్నారు. అప్పుడు జరిగిన ఏకకాల ఎన్నికల్లో కేరళలో ఈఎంఎస్ నంబూద్రిపాద్ ముఖ్యమంత్రిగా వామపక్ష ప్రభుత్వం ఏర్పడింది. 1967లోనూ కేరళలో వామపక్ష ప్రభుత్వం గెలిచింది. అదే సంవత్సరం తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో డీఎంకే అధికారాన్ని కైవసం చేసుకుంది. ఆ సమయంలో కేంద్రంలో ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నారు. అదే సంవత్సరం ఒడిశా ప్రజలు కేంద్రంలో ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ కు ఓటు వేసినా రాష్ట్రంలో మాత్రం స్వతంత్ర పార్టీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. 1984 సాధారణ ఎన్నికల్లో కేంద్రంలో రాజీవ్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ 400కు పైగా స్థానాల్లో గెలిచి విజయాన్ని సాధించింది. కొద్ది నెలల తర్వాత 1985 మార్చిలో ఆంధ్రప్రదేశ్ లో నిర్వహించిన శాసనసభ ఎన్నికల్లో శ్రీ నందమూరి తారకరామారావు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించింది. 1985లోనే కర్ణాటక శాసనసభకు నిర్వహించిన ఎన్నికల్లో రామకృష్ణ హెగ్డే నేతృత్వంలోని జనతాపార్టీ గెలిచి అధికారంలోకి వచ్చింది. 1999 అక్టోబరులో సాధారణ ఎన్నికలతో పాటు కర్ణాటక శాసనసభకు కూడా ఎన్నికలు నిర్వహించగా రాష్ట్రంలో ఎస్.ఎం.కృష్ణ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. కేంద్రంలో మాత్రం ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. తెలంగాణ శాసనసభకు ఇటీవలఅంటే 2023 నవంబరు 30న నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కొద్ది నెలల తర్వాత నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో భాజపా రాష్ట్రంలో 8 లోక్ సభ స్థానాలు గెల్చుకుందిఅని ఏ ఏ ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఫలితాలు వచ్చాయో సోదాహరణంగా వివరించారు. లోక్ సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించినా కేంద్రంలో ఎవరు అధికారంలోకి వస్తే మంచి జరుగుతుంది, రాష్ట్రంలో ఎవరు అధికారంలోకి వస్తే మేలు జరుగుతుంది, తమ నియోజకవర్గానికి ఎవరిని ఎన్నుకుంటే ఉపయోగమంటుంది అని అధ్యయనం చేసి నిర్ణయం తీసుకోగల శక్తి, యుక్తి, వివేచన ఓటర్లకు ఉంది.జమిలి ఎన్నికల వల్ల ఫలానా పార్టీకే మేలు, జాతీయ పార్టీకే మేలు అని ప్రచారం చేయడం ఓటర్ల విజ్ఞతను ప్రశ్నించడమేఅని స్పష్టం చేశారు. ప్రభుత్వాల పనితీరు, పార్టీల నడవడికను గమనించే ప్రజలు ఓట్లు వేస్తారన్నారు. ఎవరు ఎక్కడ అధికారంలోకి వచ్చినా రాజకీయ సిద్ధాంతాలకు అతీతంగా అన్ని రాష్ట్రాలు అభివృద్ధి కోసం, జాతీయ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో సుహృద్భావంతో కలిసి పని చేయాలి అని సూచించారు. పార్టీ ఫిరాయింపులు ఏమాత్రం మంచిది కాదని, పార్టీ మారాలనుకుంటే పదవికి రాజీనామా చేసి పార్టీ మారాలని, ఈ విధంగా చట్టాన్ని పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని వెంకయ్య నాయుడు చెప్పారు. ఉచితాలు మంచివి కావని, అవి ప్రజలకు నష్టం చేకూర్చేవని వెంకయ్య నాయుడు చెప్పారు. ఉచిత పథకాలను వాగ్దానం చేసే పార్టీలు, వాటికి నిధులు ఎలా సమకూర్చుకుంటాయో ముందుగానే వెల్లడించాలని, ఉచిత హామీలు నెరవేర్చని పక్షంలో ప్రజలు వారిని ప్రశ్నించే పరిస్థితి రావాలని ఆయన అన్నారు. విద్య, వైద్యం మినహా వేటికీ ఉచితాలు ఇవ్వరాదన్నారు. ఒకప్పుడు ప్రపంచంలోనే ప్రబల ఆర్థిక శక్తిగా భారత్ ఉండేదని, విదేశీయుల దండయాత్రలు, వలస పాలన తర్వాత బలహీన పడిందని చెప్పారు. మళ్లీ ప్రజల సామర్థ్యం, తెలివితేటలుయువతరం శక్తి సామర్థ్యాల వల్ల భారత్ పూర్వ వైభవం దిశగా సాగుతోందని, ప్రపంచంలోనే అయిదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా త్వరలోనే అవతరిస్తుందని చెప్పారు. అగ్రస్థానం సాధించే అన్ని అవకాశాలు భారత్ కు ఉన్నాయని, ఆ దిశగా మన దేశాన్ని అన్ని విషయాల్లోనూ సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ అంశాలన్నింటినీ దృష్ట్యా జాతీయ ప్రయోజనాలను, సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఏకకాల ఎన్నికలపై రాజకీయ పార్టీలు సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆకాంక్షించారు.




## పై రెడ్డిపాలెంలో ఘనంగా సీతారాముల వసంతోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 13)

మండలంలోని పైరెడ్డిపాలెం గ్రామంలో ఆదివారం సీతారాముల వసంతోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారిని మేళతాళాలతో వీధి వీధికి గ్రామఉత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ అర్చకులు ఎస్ మణికంత, తదితరులు పాల్గొన్నారు.






## మాజీ సర్పంచ్ రంగయ్య విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 13)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదివారం తర్లుపాడు మండలంలోని సురేపల్లి గ్రామంలో కీర్తిశేషులు, మాజీ సర్పంచ్ గ్రందే వెంకట రంగయ్య కాంస్య విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీర్తిశేషులు గ్రందే వెంకట సుబ్బయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరణ చేయడం సంతోషం అని 35 సంవత్సరాలు గ్రామ సర్పంచ్‌గా కీర్తిశేషులు వెంకట సుబ్బయ్య పని చేయడం వారి ప్రజలకు ఉన్న అభిమానం సూచిస్తున్నదని వారి దారి లోనే నడచి ఈ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి ఇమ్మడి కాశీనాధ్, టీడీపీ నాయకులు, జనసేనా నాయకులు పాల్గొన్నారు.







## ఎస్పీ దామోదర్‌ని కలిసిన పగడాల

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 13)

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని పొదిలి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికత వేత్త పగడాల మల్లికార్జునరావు ఆదివారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీకి పంచముఖ రుద్రాక్ష మాల, శ్రీశైల భ్రమరాంబికా దేవి కుంకుమార్చన కుంకుమను, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పూరి జగన్నాథుడి చిత్రపటాన్ని, శ్రీకాళహస్తి స్వామివారి ఉత్తరీయాన్ని బహూకరించారు. అనంతరం ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పగడాల మల్లికార్జునరావుని శాలువాతో సన్మానించారు.



## నేడు డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ జయంతి మహోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)

డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ 134వ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా అధ్యక్షతన ఉదయం గం.10 గంటలకు ఒంగోలులోని హెచ్‌సియం కళాశాల ఎదురుగా ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాలంకరణ అనంతరం ర్యాలీగా బయలుదేరి 10.15 గంటలకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవనానికి పోవు దారిలో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహమునకు పుష్పమాలాంకరణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. అనంతరం ర్యాలీగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవనము వరకు, తదుపరి 10.30 గంటలకు జ్యోతి ప్రజ్వలన, ప్రార్ధన గీతం, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటమునకు పుష్పమాలాంకరణ, అనంతరం 10.40 గంటలకు గౌరవ అతిధుల ఉపన్యాస కార్యక్రమం, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్డ్ తెగల సంఘ నాయకులు ప్రజలు, మీడియా మిత్రులు ఈ నెల 14వ తేదీన జరుగు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి మహోత్సవ సభకు విచ్చేసి జయప్రదం చేయాలని, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యన్ లక్ష్మా నాయక్ ఆత్మీయ ఆహ్వానం పలికారు.

## గోమాత, గోవిందుడితో ఆటలొద్దు

### వైసీపీ నేతలకు హితవు పలికిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 13)

తిరుమల తిరుపతి దేవస్థానాన్ని రాజకీయాల్లోకి లాగడం వైసీపీకి అలవాటుగా మారిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆక్షేపించారు. గోమాత, గోవిందుడితో ఆటలొద్దని హితవు పలికారు. గతంలో చంద్రబాబు నాయుడి ఇంట్లో పింక్ డైమండ్ ఉందని నోటికొచ్చిన అబద్ధాలు చెప్పారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి పింక్ డైమండే లేదని తర్వాత విచారణలో తేలిందన్నారు. ఇప్పుడేమో టీటీడీ గోశాలలో గోవులు చనిపోయాయని దుష్ప్రచారానికి తెరలేపారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తోంది. టీటీడీకి మంచి పేరు రావడాన్ని వైసీపీ నేతలు సహించలేకపోతున్నారన్నారు. వైసీపీ పాలనలో టీటీడీని భ్రష్టుపట్టించిన భూమన కరుణాకర్ రెడ్డి ఇప్పుడు గోమాతల పేరుతో రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. గోవిందుడు, గోమాతతో ఆటలాడొద్దని వైసీపీ నేతలకు హితవు పలుకుతున్నామన్నారు. గోశాలలో గోవుల సంరక్షణపై టీటీడీ అత్యంత శ్రద్ధ చూపుతోందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అప్రదిష్టపాల్జేసేందుకు ఎవరు ప్రయత్నం చేసినా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు.

## ఏపీ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా ఐ మల్లికార్జున్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 13)

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా ఇసనాకుల మల్లికార్జున్ ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు ఓబులం ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్రస్థాయిలో నెల్లూరు జిల్లా జర్నలిస్టుల కోసం క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల్లో ఉన్న క్రీడ నైపుణ్యం వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రాష్ట్రస్థాయిలో గాని జిల్లా స్థాయిలో గాని పోటీలు నిర్వహించేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నెల్లూరు జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ కమిటీని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు స్పోర్ట్స్ పై ఆసక్తి కలిగిన విలేకరులు ముందుకు రావాలని కోరారు. స్పోర్ట్స్ పై ఆసక్తిగల జర్నలిస్టులకు జిల్లా కమిటీలో స్థానం కల్పిస్తామని చెప్పారు.

## నియామకపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 13)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పెద్దారవీడు మండలంలోని చట్లమిట్ట గ్రామంలో నూతనంగా స్థాపించిన ముద్ర ఇన్ఫ్రా లైట్ వెయిట్ బ్రిక్స్ నూతన తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్త అయిన పరిశ్రమ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల నూతనంగా అంగన్‌వాడీ ఆయాలు, టీచర్ల గా సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదివారం తమ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సీడీపీఓ పాల్గొన్నారు.





## పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 13)

వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెం గ్రామంలో శనివారం రాత్రి ఉన్నం కొండయ్య కుమారుడు సీతారామ్, నాగమణి వివాహం జరగగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మంగపాటి శ్రీనివాసరావు, ఉన్నం కొండలరావు, పొడపాటి నరసింహ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో..** కందుకూరు పట్టణంలోని ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో శనివారం రాత్రి వలేటివారిపాలెం మండలం అత్తింటివారిపాలెం గ్రామానికి చెందిన కుంచాల వెంకటరమణ కుమారుడు ప్రశాంత్, దర్శిని వివాహ కార్యక్రమమునకు హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు.









## ఎమ్మెల్యే కందులకు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 13)

అమెరికా పర్యటన ముగించుకొని మార్కాపురం చేరుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున్ షాపు నందు శివాలయం ప్రతిపాదిత చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు మేడా చిన్న సుబ్బారావు, లక్ష్మీనారాయణ, ఇతర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 13)

మార్కాపురం పట్టణంలోని చెన్నకేశవస్వామి గుడి ప్రాంగణంలో చెన్నకేశవ స్వామి తలంబ్రాల సందర్భంగా బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు స్వయంగా అల్పాహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొంతల కృష్ణ, దేవిశెట్టి చంద్రశేఖర్, శాతరాజు పల్లి ప్రవీణ్, పాదర్తి ఆంజనేయులు, బేతంశెట్టి అనీల్, రామకృష్ణ, జి సతీష్, బి వెంకటేశ్వర్లు, పి కామేశ్వరరావు, తేజ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.






## కందులను కలిసిన టీడీపీ నేతలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 13)

విదేశీ పర్యటన ముగించుకొని నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో పలువురు టీడీపీ నేతలు స్వయంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ సయ్యద్ ఇమాంసా, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు షబ్బీర్‌లు పాల్గొన్నారు. మీరు ఆరోగ్యంగా ఉండాలని మార్కాపురం నియోజకవర్గ ప్రజలందరికీ ఉపయోగంగా అభివృద్ధి పథంలో నడవాలని మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంసా కోరారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.

## రామతీర్థం గంగమ్మ తల్లి తిరునాళ్లలో ఉచిత వైద్య సేవలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)

శ్రీ రామతీర్థం శ్రీ గంగమ్మ తల్లి అమ్మ వారి వార్షిక తిరునాళ్ల సందర్భంగా ,తిరునాళ్లకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అమ్మ వారి గుడి ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు. శనివారం ఉదయం నుంచి అర్ధ రాత్రి వరకు నిరంతరంగా జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల ఎమర్జెన్సీ కేసులకు అనుభవజ్ఞులైన వైద్యులచే ప్రాథమిక వైద్యం అందించడం జరిగింది. షుగర్ , బీపీ పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించడం జరిగింది. సుమారు 450 మందికి పైగా భక్తులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. అత్యవసర వైద్యం కోసం అంబులెన్సును అందుబాటులో ఉంచారు. ప్రతి సంవత్సరం అమ్మ వారి భక్తుల సౌకర్యార్థం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్న డాక్టర్ చాపల వంశీ కృష్ణ, డాక్టర్ శాంత కుమారి, వైద్య శిబిరంలో పాల్గొన్న జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, హాస్పిటల్ సిబ్బందిని ఆలయ ఈఓ గారు , భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రతినెల మొదటి గురువారం అన్ని మల్టీ స్పెషాలిటీ విభాగాలకు ఉచితంగా ఓపి, బీపీ , షుగర్,థైరాయిడ్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, నరాల స్పర్శ పరీక్ష, ఈసీజీ, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్ష, గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ చేయబడుతుందన్నారు. ఎక్స్‌రేలు మిగిలిన రక్త పరీక్షల పై రాయితీ ఇస్తున్నామని, ప్రకాశం జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.









# శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే కందుల పూజలు








(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 13)

శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం ఆదివారం అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు పెద్ద ఎత్తున స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరులు కందుల వేణుగోపాల్‌రెడ్డి, కందుల రామిరెడ్డి దంపతులు, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, ఆలయ ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి, కళ్యాణ మండపానికి పుష్పాలంకరణ శాశ్వత ఉభయదాత కుమ్మరి కాశయ్య సన్స్, చాతరాజుపల్లి మోహన్‌రావు, సంధ్యారాణి దంపతులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ చాతరాజుపల్లి శ్రీనివాసులు, అంజమ్మ దంపతులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

## పార్టీకి కార్యకర్తలే అసలైన బలం

## ప్రతి కార్యకర్త బాధ్యతగా పని చేయాలి - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)

గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీ (టిడిపి) బలోపేతం చేసేందుకు కమీటీల నిర్మాణం అత్యవసరమని దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 9,11,12 డివిజన్‌లలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కుటుంబ సాధికార సారథుల నియామకం ఎంత ముఖ్యమో వివరించారు. కుటుంబ సాధికార సారథుల నియామకం త్వరగా పూర్తి చేయాలని అని తెలిపారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయికి వ్యూహాత్మకంగా కార్యాచరణ రూపొందించాలని జనార్ధన్ అన్నారు. పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, స్థానికంగా టిడిపి మరింత బలోపేతం కావాలంటే, ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలి. ప్రతి డివిజన్, ప్రతి బూత్ స్థాయిలోనూ టిడిపి శ్రేణులు సమర్ధవంతంగా పని చేయాలని కోరారు. "కుటుంబ సాధికార సారథుల నియామకం ద్వారా డివిజన్ స్థాయిలో మరింత బలమైన నేతలను సమకూర్చుకోవాలన్నారు. ప్రభుత్వ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనపై ఉందని, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. డివిజన్‌లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణత



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 13)

బాపట్ల జిల్లా అద్దంకిలో జరిగిన షటో ఖాన్ కరెక్టే డో జిల్లా స్థాయి బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ప్రభుత్వ బాలుర హైస్కూల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయం నుంచి స్టేట్ చీఫ్ ఎగ్జామినర్ మాస్టర్ వి వేణు మాస్టర్, ధర్మవరపు వెంకటరత్నం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందరూ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణులు అయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగరికంటి శ్రీనివాస్, తల్లిదండ్రులందరూ తమ పిల్లలకి బెల్టు సర్టిఫికేట్ ఇవ్వడంతో వారి ఆనందం వ్యక్తం చేశారు.




# పకడ్బందీగా గురుకులం ప్రవేశ పరీక్ష



(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 13)

ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షను ఆదివారం పకడ్బందీగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి బి మాల్యాద్రి పరీక్షల నిర్వహణను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉచితంగా విద్య, వసతి, క్రీడా సౌకర్యాలను అందించనున్నట్లు ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి చాముండేశ్వరి పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో చైత్ర పుట్టినరోజు వేడుకలు




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 13)

స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో పొన్నలూరు పంచాయతీ సెక్రెటరీ ముప్పరాజు నారాయణ కూతురు చైత్ర పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు భోజన వసతులు కల్పించి అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని, జన్మభూమికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి మాధవరావు, సిద్ధార్థ బాబు, డి జయరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదవటం మాకిష్టం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు (ఆదివారం)న చదవటం మాకిష్టం కార్యక్రమం ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి పర్యవేక్షణలో జరిగింది. అనంతరం చదవటం మాకిష్టం కార్యక్రమంలో పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. అనంతరం పిల్లలతో నీతి కథలు సొంతంగా చెప్పించటం, చదివించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాసకులు జాలాది మోహన్ వ్యక్తిత్వ వికాసం గురించి తెలియజేశారు. పిల్లలు చదువులో ముందుండాలంటే ఆటలు పాటల్లో చురుగ్గా ఉండాలని, కథల ద్వారా సృజనాత్మకత పెరుగుతుందని, ఆత్మవిశ్వాసంతో సమస్యలు తొలగించుకోవాలని పుస్తకాలు చదవటం ద్వారా విలువలు పెరుగుతాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి క్రమశిక్షణ ఎంతో అవసరం అని చదువు తెలివి తేటలు వుండి క్రమశిక్షణ లేకపోతే నష్టపోతారని హితవుపలికారు. మంచిఅలవాట్లు చేసుకోవాలని మృదువుగా మాట్లాడాలని, రోజు వారి పనులను వాయిదా వేయకూడదని ఇతరులకు చేయగలిగిన సహాయం చేయాలని, నియమ నిబంధనలు పాటించాలని కోరారు. చివరగా పిల్లలకు పెన్నులు బహుమతిగా మోహన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పి. ఇమ్మానుయేలు, యస్ అనిల్ బాబు, పి దయామణి, లక్ష్మి, పాఠకులు, పిల్లలు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com

8 | 14.04.24
సోమవారం

# కూల్...కూల్
# ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం

## నగరంలో ఈదురుగాలులతో కూడిన వర్షం






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 13)

ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా నగరం అంతా చల్లబడి, నల్లగా కమ్మేసిన మబ్బులు, వెంటనే ఈదురు గాలులతో, ఉరుములు మెరుపులతో వర్షం పడడంతో కొన్నిచోట్ల చెట్లు విరిగిపోయి పడిపోయాయి. బోర్డింగ్స్ ఈదురు గాలులకు ఎగిరిపోయాయి. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిప్పురవ్వలు వచ్చాయి. కొన్ని కాలనీలలో విద్యుత్ స్తంభించింది.









## ఈదురు గాలులకు పూర్తిగా లేచిపోయిన రేకులు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 13)

మండలంలోని చెన్నుపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు -నేడు కింద నూతనంగా నిర్మించిన డైనింగ్ హాల్ శనివారం అకస్మాత్తుగా వర్షంతో కూడిన ఈదురుగాలు రావడంతో పైన ఉన్న రేకులు పూర్తిగా లేచిపోయాయి. ఆ సమయంలో విద్యార్థులు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

## బాల్య మిత్రుడు షేక్ ఖాదర్ భాషాకి శ్రద్ధాంజలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 13)

బాల్య మిత్రుడుని పోగొట్టుకోవడం చాలా బాధాకరమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణంలోని 18 వ వార్డు నీలకంఠం వారి వీధిలో నివసిస్తున్న షేక్ ఖాదర్ భాషా(పండ్ల కొట్టు ఖాదర్) అనారోగ్యంతో మరణించారు. ఆదివారం వారి మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా బాల్య స్నేహితుడు షేక్ ఖాదర్ బాషా మరణించడం బాధాకరమని ఒక మంచి స్నేహితుడిని పోగొట్టుకున్నానని ఆయన వ్యక్తపరచారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, విజేత కాలేజ్ కరస్పాండెంట్ అరుణోదర్, మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్ఎన్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో నెల్లూరు జిల్లా మూడవ స్థానం కైవసం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 13)

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ అసోసియేన్ ఆధ్వర్యంలో ఆంధ్ర గోవా లో ఈనెల 12,13 వ తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలలో నెల్లూరు జిల్లా జట్టు ప్రతిభ కనబరచి మూడవ స్థానాన్ని సాధించింది. ఈ విజయానికి గుర్తుగా జట్టుకు కప్ 5000 రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ పోటీలలో మొత్తం 13 జిల్లాల జట్లు పాల్గొన్నాయి. వాటిలో అనంతపురం జిల్లా మొదటి స్థానం, పశ్చిమ గోదావరి జిల్లా రెండవ స్థానం గెలుచుకున్నాయి. నెల్లూరు జిల్లా జట్టు మూడవ స్థానం కైవసం చేసుకుంది. విజేతలకు అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు చేతుల మీదుగా ట్రోఫీలు, ప్రైజ్ మనీ బహుమతులు అందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొల్లా సతీష్, రాష్ట్ర అధ్యక్షుడు ఓబులం ప్రసాద్ మాట్లాడుతూ త్వరలోనే అన్ని జిల్లాలలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 13)

సమాజంలో పేద ప్రజలను గుర్తించి వారిని ఆదుకోవడమే పవర్ ఫౌండేషన్ లక్ష్యమని ఆ సంస్థ వ్యవస్థాపకులు న్యాయవాది జి.జె రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని నెహ్రూ నగర్ కు చెందిన వికలాంగుడు షేక్ ఇమాంసాకు రూ.5వేల విలువైన నిత్యవసర సరుకులను జయంతి నగర్ ఫౌండేషన్ ఆశ్రమంలో అందజేశారు. అనంతరం జి.జే రావు మాట్లాడుతూ పవర్ ఫౌండేషన్ పేరిట ఐదేళ్ల నుంచి మాచర్ల , పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు ఎన్నో సేవలను అందించడం జరిగిందన్నారు. పవర్ ఫౌండేషన్ తరపున సేవలను మరింత విస్తరించేందుకు దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ క్రమంలోనే ఇమాంసాకు బియ్యం, కిరాణా సరుకులను ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పి మునయ్య, కన్వీనర్ వై సాంబశివరావు, జి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రమణీయ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి దంపతులు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 13)

పల్నాటి ప్రజల ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా శనివారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం నయనానందకారంగా సాగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీ సమేతంగా విచ్చేసి స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. పురవీధులు ఊరేగింపుగా నూతన వధూవరులైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను కళ్యాణ మండపంలోకి తోడ్కొని వచ్చి. అశేష భక్తుల నడుమ అంగరంగ వైభవంగా కల్యాణోత్సవాన్ని జూలకంటి దంపతులు జరిపించారు. ఈ ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు పర్యవేక్షించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com